విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

లేస్ ఉత్పత్తుల మార్కెటింగ్ విస్తరణకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం: నరసాపురం అలంకృతి లేస్ పార్క్ ఉత్పత్తుల మార్కెటింగ్ విస్తరణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ లేస్ పార్క్ పై సంబంధిత అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లేస్ ఉత్పత్తులు ప్రజల ఆదరణ పొందేలా నూతన డిజైన్లు రూపొందించడంతోపాటు, మార్కెటింగ్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 35 కామన్ ప్రొడక్షన్ సెంటర్స్, 15 కామన్ ఫెసిలిటేషన్ సెంటర్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకురావాలన్నారు. వీటికి భారత ప్రభుత్వం కేటాయించిన నిధులకు సంబంధించిన యూసీ లను వెంటనే సంబంధిత శాఖకు అందజేయాలన్నారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ద్వారా ఔత్సాహికులకు శిక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, భారత ప్రభుత్వ టెక్స్‌టైల్స్ శాఖ విజయవాడ హ్యాండీక్రాఫ్ట్స్ సర్వీస్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.అపర్ణ లక్ష్మి, జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అధికారి కె.అప్పారావు, జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎం.రవికుమార్, పరిశ్రమ శాఖ ఐపీఓ, డిఆర్‌డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వహణపై శనివారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్, ఎస్.ఎస్.సి. పరీక్షల నిర్వహణలో మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 15వ తేదీ నుండి ఏప్రిల్, 4 వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎస్.ఎస్.సి పరీక్షలు ఏప్రిల్, 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహిస్తారన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను 9 గంటల తరవాత, ఎస్.ఎస్.సి . పరీక్షలకు ఉదయం 9.30 నిల తరవాత పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోరన్నారు. పరీక్ష హాలు లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించకూడదన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పర్యవేక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 18004257635, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్ 7032241842, 08812230197 నంబర్లకు ఫోన్ చేసి ఏదైనా సమస్యలు ఉంటె తెలియజేయాలన్నారు. జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ, జిల్లా విద్యా శాఖాధికారి రవిసాగర్, ఆర్ ఐ ఓ చంద్రశేఖర్ బాబు, డి వీ ఈ ఓ ప్రభాకరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఐఏఎస్‌లు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని నూతనంగా వివాహం చేసుకున్న ఐఏఎస్‌లు ఇమ్మడి పృథ్వీతేజ్, జాహ్నవి శనివారం దర్శించుకున్నారు. ద్వారకా తిరుమల గ్రామానికి చెందిన యిమ్మడి పృథ్వీతేజ్ హైదరాబాద్‌కి చెందిన జాహ్నవి వివాహం శుక్రవారం రాత్రి ద్వారకాతిరుమలలో జరిగింది. నిజానికి ఇలా ఐఏఎస్ అధికారులు వివాహాలు చేసుకోవడం అనేది ఎప్పటినుంచో జరుగుతూనే ఉంది. ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన పృథ్వీతేజ్ గ్రామస్థులందరిని తన వివాహానికి పిలిచి పెళ్ళిచేసుకోవడంతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు. వివాహానికి విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, పలువురు జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు. ఈక్రమంలో ద్వారకాతిరుమల శ్రీస్వామివారి దర్శనానికి వచ్చిన నూతన వధూవరులకు ఆలయ అధికారులు పూర్ణకుంభస్వాగతం పలికి ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఐఏఎస్‌ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

NOTICE

Under the instruction of my client i.e. The Manager, M/s. Shriram Housing Finance Limited, Door Number 74-12-6, Part of 1st Floor Apparao Road Junction, Ramalayam Junction Rajamahendravaram, I hereby issue the following notice to the Public in General

1. One Sri Gajula Srinivas S/o.Pulla Rao of Malakapalli of Tallapudi Mandal, approached my client for loan on his property covered under the registered sale deed got executed by Maddukuri Satya Goutham Kumar in favour of Gajula Srinivas and the document was registered before the SRO Vegeswarapuram Document No.2036/2020, dated 22-09-2020.
2. My client verified the documents and is willing to sanction loan to Sri Gajula Srinivas on his property covered by the above sale deed.
3. If anybody got any attachments, injunctions or objections for sanction of loan on the property covered above sale deed to Sri Gajula Srinivas they may raise their objections within seven days from the date of issue of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction of loan.
4. **Schedule of Property : (Document No.2036/2020)**

1st Item: West Godavari District, Taallapudi Mandal, Sri Vegeswarapuram Sub-Registrar's Office limits, Malakapalli Gram Panchayat, Malakapalli Village, R.S.No.241 consisting site admeasuring 613-32 Square Yards in site West side admeasuring 130-5 Square yards vacant site boundaries: (Nearest Door No.1-26)
EAST: 81-0 Ft. 2nd Item therein. **SOUTH:** 14-6 Ft. House site of Kapelli Venkateswara Rao. **WEST:** 81-0 Ft. Kapavaram to Prakkilanka Road. **NORTH:** 14-6 Ft. Site of Padmanabhuni Sita Ramaiah.
Within above boundaries, an extent of 130-5 Square Yards or 109-113 Square Meters site.

2nd Item: West Godavari District, Taallapudi Mandal, Sri Vegeswarapuram Sub-Registrar's Office limits, Malakapalli Gram Panchayat, Malakapalli Village, R.S.No.241 consisting site admeasuring 613-32 Square Yards in East side admeasuring 482-82 Square Yards, and admeasuring 368-63 Square Yards in it West side 64-89 Square yards total admeasuring 547-71 Square Yards site and therein Assessment No. 19, Old Door No.1-25, New Door No.1-26, 2245 Square Feet Plinth area R.C.C. Daba, admeasuring 252 Square Feet Plinth area R.C.C. Portico, 120 Square Feet Plinth area R.C.C. Shed, 813 Square Feet Plinth area Petals shed including site boundaries:
EAST: 83-0 Ft. 3rd Item therein, remaining site of the executants. **SOUTH:** 58-3 Ft. House site of Kuntamukkala Padma. **WEST:** 86-3 Ft. 1st Item, therein. **NORTH:** 58-3 Ft. Site of Padmanabhuni Sita Ramaiah.
Within above boundaries, an extent of 547-71 Square Yards or 457-951 Square Meters site and therein Door No.1-26, 2245 Square Feet Plinth area R.C.C. Daba, admeasuring 252 Square Feet Plinth area R.C.C. Portico, 120 Square Feet Plinth area R.C.C. Shed, 813 Square Feet Plinth area Petals shed, and in this house No.44, 1802 Electrical Services, together with Doors, Doorways, Windows, Cup Boards, Basement, Ceiling, and general passage ways, water sources and with all usual easement rights.

3rd Item: West Godavari District, Taallapudi Mandal, Sri Vegeswarapuram Sub- Registrar's Office limits, Malakapalli Gram Panchayat, Malakapalli Village, R.S.No.241, East site of the 2nd item admeasuring 336-63 Square Yards in it North side admeasuring 64 Square Yards vacant site boundaries:
EAST: 15-0 Ft. Panchayat Road. **SOUTH:** 38-0 Ft. Remaining site of Executants. **WEST:** 15-0 Ft. 2nd Item, therein. **NORTH:** 39-0 Ft. Site of Padmanabhuni Sita Ramaiah.
With in the above boundaries admeasuring 64 Square yards in it undivided half share joint share right admeasuring 32 Square yards or 26-755 Square Meters site, comprising the total of three items admeasuring 710-21 square yards or 593-820 Square meters site, in 2nd Item R.C.C. Daba, Portico, R.C.C. Shed, Petals Shed and general passages, water sources and with all usual easement rights.

Note: Through the Item No.3 site the Purchaser can approach to the Eastern Side Panchayat Road and from Northern Side Panchayat Road.

Rajahmundry **KARTHA JAGADEESH KUMAR,** Advocate
11-03-2023 Aryapuram, Rajahmundry, Cell: 9440670329

ఇంటర్ పరీక్షలకు వేళాయె

- **15 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు**
- **జిల్లా కేంద్రానికి పరీక్షల సామాగ్రి**

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: ఏడాదంతా చదివిన చదువును మార్కుల రూపంలో మార్చుకునే సమయం విద్యార్థులకు ఆసన్నమైంది. పరీక్షలకు విద్యార్థులు సిద్ధపడుతుంటే అధికారులు వాటిని పకడ్బందీగా నిర్వహించే ఏర్పాటులో నిమగ్నమయ్యారు. కోవిడ్ నేపథ్యంలో గత రెండు సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ పరీక్షలు సవ్యంగా జరగలేదు. వైరస్ తగ్గుముఖంతో ఈ విద్యా సంవత్సరం తరగతులు పూర్తిస్థాయిలో నిర్వహించిన ఇంటర్ బోర్డు అధికారులు పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నారు.

106 కేంద్రాలలో నిర్వహణ

మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రోజు విడిచి రోజు ఉదయం గం.9 నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరగనుండగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 106 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. 106 మంది ముఖ్య పర్యవేక్షక అధికారులు,106 మంది డిపార్ట్మెంట్ అధికారులు, 5 సిట్టింగ్ స్క్వాడ్, 5 ఫ్లయింగ్, కస్టోడియన్స్ స్క్వాడ్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆచంటను సమస్యాత్మక కేంద్రంగా గుర్తించామని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టంగా పరీక్ష నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించామని ఆర్ఐఓ చంద్రశేఖర్ తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల వారు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరు కానున్నారు. ఆయా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య కిట్లు, మందులు అందుబాటులో ఉంచనున్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆ శాఖ అధికారులను ఇంటర్ బోర్డు అధికారులు కోరారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. తక్కువ వ్యవధి ఉండడంతో బోర్డు కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లాకు అవసరమైన ఓఎంఆర్ సీట్లు, మెయిన్ ఆన్సర్ షీట్లు తదితర పరీక్షల సామాగ్రి జిల్లాకు పంపారు. ఇప్పటికే హాల్ టికెట్లు జిల్లాకు రాగా ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ జ్ఞానభూమి లాగిన్ నుంచి డౌన్లోడ్ చేసుకుని విద్యార్థులకు వెంటనే అందించాలని ఆర్ఐఓ ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు ఉంటే ఆర్ఐఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

హాల్ టికెట్ల కోసం అవస్థలు

విద్యార్థుల హాల్ టికెట్ల కోసం వెళుతుంటే కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తే గాని ఇవ్వమని చెబుతుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు హాల్ టికెట్లు నిలపరాదని అలా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మరో 4 రోజులలో పరీక్షలు ప్రారంభం కానుండడంతో హాల్ టికెట్ల విషయమై ఆందోళన చెందుతున్నారు.

ఇబ్బంది పెడితే చర్యలే
ఆర్ఐఓ. చంద్రశేఖర్

ప్రయోగ పరీక్షలు మంగళవారంతో అన్ని కేంద్రాలలో ముగిశాయి. ప్రధాన పరీక్షలకు ఏర్పాటు చేస్తున్నామని ఆర్ఐవో చంద్రశేఖర్ తెలిపారు. ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, హాల్ టికెట్ల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటంకాలు ఏర్పరిచే వారిపై శాఖా పరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని సమస్యలు ఎదురైతే తమ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

విశాలాంధ్ర - వేలేరుపాడు : అగ్ని ప్రమాదం వలన లక్షల్లో నష్టపోయిన కన్నాయిగుట్ట కుటుంబాలకు అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ తెలిపారు. పలువురు జిల్లా నాయకులతో కలిసి సర్వం కోల్పోయిన 27 కుటుంబాలను శనివారం పరామర్శించారు. జరిగిన నష్టం వలన పేద కుటుంబాలు తీవ్రంగా నష్ట పోయాయన్నారు. ప్రతి ఒక్కరూ సహాయం అందించాలని కోరారు. పలువురు దాతల సహకారంతో బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తున్నామని తెలిపారు.

ఆశ్రం మెడికల్ కాలేజీ వారు 18 రకాల వంట పాత్రల కిట్టు, త్రినాధ్ లైఫ్ స్టైల్, నాగలక్ష్మిలు చీరలు, ఆశ్రం హాస్పటల్, ప్రభుత్వ వైద్యశాల ఏఐటీయూసీ వర్కర్స్ యూనియన్ వారు దుప్పట్లు, స్టీల్ సామాగ్రి, నాయకులు కృష్ణమాచార్యులు వంట పాత్రలు, ఎస్ఎఫ్ఐడబ్ల్యు కోశాధికారి మావూరి విజయ దుస్తులను సమకూర్చారని అన్నారు. అడ్డగర్ల ఇందిర రూ.10 వేలు, ఏలూరు ఏరియా పార్టీ రూ.5 వేలు, దేగా ప్రభాకర్ రూ.5 వేలు నగదు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండాలని, ఫైర్ స్టేషన్ స్థానికంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. **అండగా నిలిచిన మహిళా సమాఖ్య** :27 బాధిత కుటుంబాలకు 40,500 నగదు సహాయంగా అందించి మండల మహిళా సమాఖ్య అండగా నిలిచింది. మండలంలోని వివిధ గ్రామాల మహిళలు అగ్ని బాధితులకు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఎస్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా నాయకులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, మావూరి విజయ, గొర్లి స్వాతి, బేత పద్మ, ఏలూరు ఏరియా నాయకులు కొండేటి రాంబాబు, శాయన అభిలాష్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నెపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య, వెంకటేశ్వర్లు, వీరయ్య, సత్తిబాబు, రమాదేవి, సాయమ్మ, దేశమ్మ, తులసి, చిన్నమ్మి, విమల, బంధం సాయమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లాలో పేదలందరికీ ఇళ్ల పథకం కింద ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాలను ఎట్టిపరిస్థితులలోనూ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ గృహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం ప్రగతిలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నవరత్నాల కార్యక్రమంలో పేదలందరికీ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాన్ని లబ్దిదారులకు తెలియజేసి, ఇళ్ళ నిర్మాణ ప్రగతిని మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అమలులో అధికారులు సిబ్బంది ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ ఏ .వి. ఎన్ . ఎస్. మూర్తి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, ఆయా మండలాల తహాసీల్దార్లు, ఎంపిడిఓ లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇంజినీర్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

రైతు భరోసా వ్యవస్థను బంగ్లాదేశ్‌లో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం

బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రణాళిక ఉప కార్యదర్శి ఫిరోజ్ ఆల్ మమూన్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లో రైతులు నాట్లు వేసిన నాటి నుండి పంట కొనుగోలు చేసే వరకు రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రైతులకు మేలు చేసే విధంగా ఉన్నాయని వాటిని తమ దేశ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రణాళిక ఉప కార్యదర్శి ఫిరోజ్ ఆల్ మమూన్ అన్నారు.



శనివారం పెదతాడేపల్లిలోని రైతు భరోసా కేంద్రాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు, హార్టీకల్చర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జానకిరామ్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రం ద్వారా అందుతున్న వివరాలను బంగ్లాదేశ్ ప్రతినిధులు రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ఆల్ మామూన్ మాట్లాడుతూ రైతులకు ఈ క్రాఫ్ నమోదు చేయించడం ద్వారా ప్రభుత్వం నుంచి అందే అన్ని సంక్షేమ సదుపాయాలు రైతులకు మేలుకరంగా ఉన్నాయన్నారు. ఈ వ్యవస్థను అమలు చేసే విధంగా తమ బంగ్లాదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. హార్టీకల్చరల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ టి. జాన కిరామ్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని అర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినధులు అబుల్ ఫీజ్ మహమ్మద్, షాబుద్దీన్ డాక్టర్ జమాలుద్దీన్, డాక్టర్ ఫెరోజ్ ఖాన్, కరుణశ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.ఎన్.ప్రసాద్, ఆర్.బి.కె. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్షలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - తణుకు : అగ్రిగోల్డ్ బాధితులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కోరుతూ ఈనెల 15,16,17 తేదీల్లో విజయవాడలో జరుగనున్న అగ్రిగోల్డ్ బాధితుల నిరసన దీక్షలు విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. శనివారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో భీమారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి డిపాజిట్ల సొమ్ము చెల్లించి సంపూర్ణ న్యాయం చేస్తామని వాగ్దానం చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాల కాలం గడుస్తున్నా ఇప్పటికీ న్యాయం చేయలేక పోయారని ఎద్దేవా చేసారు. అధికారమే ధ్యేయంగా అగ్రిగోల్డ్ బాధితులకు వాగ్దానాలు గుప్పించిన సీఎం వాటిని అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో గద్దె దించడం ఖాయమని భీమారావు హెచ్చరించారు. అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. చనిపోయిన కుటుంబాలకు కనీసం ఎక్స్ గ్రేషియో కూడా చెల్లించడం లేదన్నారు. పదివేలు, ఇరవై వేల రూపాయల లోపు డిపాజిట్ దారులకు వారి డిపాజిట్ల సొమ్ము చెల్లిస్తామని చెప్పిన సీఎం వారికి పూర్తి స్థాయిలో చెల్లించ లేదన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేసి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని కోరుతూ అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 15,16,17 తేదీల్లో జరుగనున్న నిరసన దీక్షలు,17 న సత్యాగ్రహంలో ఏజెంట్స్ తో పాటు కష్టమర్స్ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని భీమారావు కోరారు. విలేకరుల సమావేశంలో అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి వై.నాగలక్ష్మి, అసోసియేషన్ తణుకు బ్రాంచి అధ్యక్షుడు నల్లాకుల గణపతి, కార్యదర్శి నూనె శ్రీనివాస్, గుత్తుల కొండయ్య,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి పాల్గొన్నారు.

ఇప్టా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

ఏపీ ప్రజానాట్య మండలి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సీతారాం ప్రసాద్

విశాలాంధ్ర -భీమవరం: ఈనెల 17 నుండి 19 వరకు ఝార్ఖండ్ రాష్ట్రం డల్టోన్ గంజిలో జరిగే ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ 15వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఎ.పి.ప్రజానాట్య మండలి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సీతారాం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఇప్టా జాతీయ మహాసభల కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్టా 1943 సంవత్సరం లో బొంబాయిలో స్థాపించబడిందని అదే సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలిగా ఆంధ్రప్రదేశ్‌లో అవతరించిందన్నారు. పౌర జీవితం ప్రమాదంలో పడిన పరిస్థితుల్లో ఎప్పటికప్పుడు కొత్త కళారూపాలను సృష్టించుకుంటూ ముందుకు సాగుతున్న ఇప్టా జాతీయ మహాసభల్లో కవులు. కళాకారులు. కళాభిమానులు ప్రజాతంత్ర వాదులు పాల్గొని జయప్రదం చేయాలని ఎం. సీతారాం ప్రసాద్ కోరారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పులఖండం ఉగాది, చాంద్ బాషా, తిరుమాని కామేశ్వరరావు, చంటి రాజు, కాటి వెంకటరత్నం, పులగం నాగ నరసింహారావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ అన్నదానం

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: ఆగిరిపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 38వ వారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ నంబూరి చంటి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ ట్రస్ట్ వారిని అభినందించారు. ఇన్ని వారాలుగా అన్నదానం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఉన్నతమైన ఆలోచనతో ప్రజా సేవ చేయాలనే భావం కలగటం అది కొంతమందికే ఉంటుందని, అది ఉదయగిరి కృపారావు కి కలగటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబులు, వట్టిగుడిపాడు సర్పంచ్ వెలమర్తి ప్రకాష్, దళిత బహుజన గిరిజన హక్కుల దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కలపాల సురేష్ బాబు, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఇంచార్జ్ కంబాల ప్రదీప్, వైయస్సార్సీపి నూజివీడు ఎస్ సి సెల్ పట్టణ అధ్యక్షులు ప్రతిపాటి సురేష్ (జోజి), వైసిపి కౌన్సిలర్ కల్లేపల్లి ఆదినారాయణ, నెరసురామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నెరుసు రాజేష్, ఆగిరిపల్లి మండల బిజెపి అధ్యక్షులు కొవ్వలి బాబురావు, ట్రస్ట్ సభ్యులువెలమర్తి రాజారావు, ప్రొద్దుటూరు కిరణ్, కంచిపోగు జోజి, జంపిన ప్రసాద్, చింతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. 300 మంది భోజనం చేశారు.

మొక్కల సంరక్షణకు నగదు అందజేత

విశాలాంధ్ర- ముసునూరు: ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటండి,ఆ మొక్క భవిష్యత్ తరాల వారికి ఉపయోగపడుతుందనేది కాకుండా ఆ మొక్కను పెంచి, పోషించినందుకు గాను సంవత్సరకాలం రూ. పదివేలు నగదు అందజేశారు. సీర్రా బాలకృష్ణ,మండలంలోని చింతలవల్లి శివారు గోగులంపాడు గ్రామానికి చెందిన ఎన్.ఏ.కె.డి సంస్థ మేనేజరు తమ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏటా మొక్కలు నాటడం ప్రారంభిస్తారు. ఈ సంవత్సరం మొక్కలు పెంచడానికి కూడా నగదు అందచేయడంతో గోగులంపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నిర్బంధ వైఖరి విడనాడాలి

- ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న నిర్బంధ వైఖరి విడనాడాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు కోరారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు శనివారం స్థానిక కోట దిబ్బ ఎస్ ఆర్ 1 వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నగర కార్పొరేషన్ ఉద్యోగ సిబ్బంది ఉదయం మస్టర్ సమయంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు అధ్యక్షతన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి రాకముందు తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సిపిఎస్‌ను వారం రోజులలో రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తానని చెప్పి 4 సంవత్సరాలు కావస్తున్నా అమలు చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలుపరుస్తూ సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏలూరు కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఏడుగురు ఎన్ ఎం ఆర్ లకు బకాయిపడిన 3 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగంలోని కాంట్రాక్ట్ సిబ్బందికి పెరిగిన వేతనాలు తాలూకా అరియర్స్ బకాయిని చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన ఇవ్వాలని, ముఖ హాజరును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావు, ఎస్ఎంవి సుబ్బారావు, బి పెద్దిరాజు, ఎం సయ్యద్ బాజి, జె. శ్రీనివాసరావు, సిహెచ్ హరినాథ్ బాబు, బి కే దుర్గాప్రసాద్, డి. ప్రసాద్, మీసాల శ్రీనివాసరావు, తదితరులు నాయకత్వం వహించారు.

ఇంటింటికి ఫీవర్ సర్వే

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు, సి.హెచ్. అగ్రహారం గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు 50వ ఫీవర్ సర్వే నిర్వహించి నట్లు ఆయా గ్రామ కార్యదర్శి లు ఆర్. డి.రామారావు,స్రవంతి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య సహాయకుడు నామాల రాజు మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి ఫీవర్ సర్వే జ్వరం,దగ్గు లక్షణాలు హెచ్ 3 ఎన్2 ఇన్ ఫ్లూయెంజా నివారణకు పై లక్షణాలు వున్న వారిని గుర్తించి ప్రత్యేక ఓపి ఏర్పాటు చేసి నివారణకు మందులు అందచేస్తున్నట్లు రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఏసమ్మ, ఆశ కార్య కర్తలు వర లక్ష్మీ, భవానీ, పి.దుర్గ, కృష్ణ కుమారి , సచివాలయం వాలంటీర్లు టీమ్ గా ఏర్పడి సర్వే నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

సెల్ ఫోన్ దూరంగా ఉంచితే పదిలో నూరు శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : పాఠశాల అనంతరం ఇంటికి చేరుకున్న విద్యార్థులకు తల్లి దండ్రులు సెల్ ఫోన్, టి వి, ట్యాబ్ లు వంటివి దూరంగా ఉంచితే పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు షేక్ లాల్ బిబి అన్నారు. శనివారం పేద తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయు రాలు షేక్ లాల్ బీబీ మాట్లాడుతూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు పాఠశాలలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషితో పాటు ఇంటిదగ్గర తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఇంటికి చేరుకున్న విద్యార్థులకు సుమారు రెండు గంటలపాటు స్టడీ అవర్స్ నిర్వహించాలని తెలిపారు టీవీ, ట్యాబ్, సెల్ ఫోన్ లాంటివి పరీక్షలు ముగిసే వరకు దూరంగా ఉంచాలని తెలిపారు. త్వరగా అరిగిపోయే ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు, సర్పంచ్ పోతుల అన్నవరం, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సాయంత్రం స్టడీ అవర్స్ లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజనేయులు, రజిని, విద్య శ్రీ, హరి ప్రసాద్, చంద్రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి స్పందన రద్దు

విశాలాంధ్ర - ఏలూరు : ఈనెల 13వతేదీ సోమవారం జరగబోవు స్థానిక సంస్థల ఎం ఎల్ సి ఎన్నికల కారణంగా ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం, ఏలూరు ,జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ కార్యాలయాల్లో, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో, జంగారెడ్డిగూడెం, చింతలపూడి నగర పంచాయతీ, జిల్లాలోని మిగిలిన 20 మండల కార్యాలయాల్లో నిర్వహించబడు స్పందన కార్యక్రమం రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని నూజివీడు రెవిన్యూ డివిజనల్ , మున్సిపల్ కార్యాలయం , నూజివీడు, అగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు, ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి, కైకలూరు మండల కార్యాలయాల్లో సోమవారం స్పందన యథావిధిగా నిర్వహిస్తారన్నారు.

తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



విశాలాంధ్ర పెంటపాడు: మండల కేంద్రమైన పెంటపాడు గ్రామంలోని స్థానిక గవర్నమెంట్ పోస్ట్ బేసిక్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీఎన్వి ప్రసాద్, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూలు కమిటీ చైర్మన్ కళింగ లక్ష్మణరావు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీఎన్వి ప్రసాద్ విద్యార్థిని, విద్యార్థుల,ప్రోగ్రెస్ గురించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నారో, వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు చేపట్టిన ప్రణాళికల గురించి తల్లిదండ్రులకు సవివరంగా తెలియజేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటి వద్ద చదివించాలని, పిల్లల మేధాశక్తి కి దోహదపడే మంచి పౌష్టికాహారం కూడా తమపిల్లలకు అందించాలని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు. పోస్ట్ బేసిక్ హైస్కూల్ పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ కళింగ. లక్ష్మణరావు మాట్లాడుతూ గడిచిన సంవత్సరం కంటే మంచి పాస్ పర్సంటేజ్ ఈ సంవత్సరం కూడా విద్యార్థులు సాధించాలని ఆకాంక్షిం చారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు గత ఏడాది టెన్త్ క్లాస్ మండల ఫస్ట్ మన పాఠశాలకు వచ్చిందని, ఈ సంవత్సరం కూడా రావాలని విద్యార్థుల తల్లిదండ్రులుఉపాధ్యాయులను కోరారు.

నైపుణ్యాలను ప్రదర్శించాలి

విశాలాంధ్ర -భీమవరం: ఉద్యోగంలో చేరిన తరువాత మరిన్ని నైపుణ్యాలను ప్రదర్శించాలని అప్పుడే కెరీర్ లో ముందుకెళతారని ఐఐటీ న్యూఢిల్లీ డీన్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. కేంపస్ ప్లేసుమెంటులో ఎంపికైన వెయ్యి మంది ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జ్ఞాపికలు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెరీర్ లో ముందుకెళ్లాలని నిత్యం మిమ్మల్ని మీరు నిరూపించుకునే నైపుణ్యాలను ప్రదర్శించాలని అన్నారు.

ఆంధ్రా, తెలంగాణా టిసిఎస్ రీజినల్ హెడ్ హెడ్ పర్వీన్ అహ్మద్ మాట్లాడుతూ డిజిటల్ రంగంలో అపార అవకాశాలున్నాయని, కోడింగ్‌లో ప్రావీణ్యం పొందాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ సాగి నిషాంత్ వర్మ, పాలకవర్గ సభ్యులు ప్రతీక్ వర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతిరాజు, టిసిఎస్ ప్రతినిధి ప్రసాద్, ప్లేసుమెంట్ ఆఫీసర్ కె.సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల మాక్ పోలింగ్

విశాలాంధ్ర - భీమడోలు : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భీమడోలు విసి కన్వెన్షన్ హాల్ వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల మాక్ పోలింగ్ కార్యక్రమం ఎమ్మెల్సీ అభ్యర్థి వంక రవీంద్రతో కలిసి ఉంగుటూరు ఎంఎల్ఎ వాసుబాబు అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రాధాన్యత ఓటింగ్ విధానంపై స్థానిక ప్రజా ప్రతినిధులైన ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు అవగాహన కల్పిస్తూ మాక్ వోటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి జగన్ సరికొత్త ఒరవడికి నాంది పలికారని కొనియాడారు. నామినేటెడ్, పార్టీ, అధికారిక పదవుల్లోనూ అన్ని సామాజిక వర్గాలకి ప్రాతినిధ్యం కల్పించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

మహిళలను చైతన్యపరచిన సావిత్రిబాయిపూలే

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : భారతదేశంలో మహిళలు చైతన్య వంతులు కావడానికి గల కారణం సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు పేర్కొన్నారు. స్థానిక బీసీ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి కార్యక్రమం బీసీ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొదటి ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా, మహిళలను చైతన్యవంత పరచడంలో ఆమె చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు. చట్టసభలలో మహిళలకు 50 శాతం సీట్లు ఇచ్చే సాధనా దిశగా ముందడుగు వేయాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మహిళలు పార్టీలకు అతీతంగా మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడి చర్ల సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సురవరపు గోపాల రాజు, కొయ్యలగూడెం మండల వైస్ ఎంపీపీ మట్ట వనజాక్షి, మండల బీసీ నాయకులు జవ్వాది శ్రీనివాసరావు, బూసి త్రిమూర్తులు, శెట్టి శ్రీనివాసరావు, ముప్పా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల పంపిణీ

విశాలాంధ్ర-టి నరసాపురం: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి వుండాలని పోలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి తెలిపారు. బండి వారి గూడెం పంచాయితీలోని నాయకుల గూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి ఆయన సోదరుడు గన్నిన లక్ష్మణరావు జ్ఞాపకార్థం పిల్లలు కూర్చోవడానికి శనివారం 30 కుర్చీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాళం కాశీ, కొప్పర్తి గోపి, జోసుబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గోవుల స్వీకరణ తాత్కాలికంగా నిలిపివేత

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల :: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నిర్వహిస్తున్న గోశాలనందు భక్తులచే సమర్పించబడు గోవులను స్వీకరించే కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేశామని ఆలయ కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాధరావు పేర్కున్నారు. గత కొద్ది నెలలుగా దేశవ్యాప్తంగా లంపి స్కిన్ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగాబయటనుండి వచ్చే గోవులను స్వీకరించడంలేదని ఈవో తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాటు

ఆకివీడు-విశాలాంధ్ర : ఇంటర్మీడియట్ పరీక్షల్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఆర్డిఓ దాసి రాజు అన్నారు. శనివారం ఈనెల 15వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు నేపథ్యంలో ఆకివీడులోని కార్తికేయ, విద్యా వికాస్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈయన వెంట వీఆర్వో దానయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

విశాలాంధ్ర-ముసునూరు: మండలంలోని గోపవరం గ్రామంలో గడ్డివాము దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్లగా ముసునూరు మండలం గోపవరం గ్రామంలో శనివారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు పుట్టి లక్ష్మణరావుకు చెందిన 5 ఎకరాల గడ్డివాము దగ్ధం, కాగా సుమారు 50వేలు నష్టం వాటిల్లినట్లు విఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు.

వైద్య శిబిరం పరిశీలించిన ముద్దరబోయిన

విశాలాంధ్ర- ముసునూరు: మండలంలోని చక్కపల్లి గ్రామంలో కూచిపూడి లక్ష్మినారాయణ కమ్యూనిటీహాల్ వద్ద మండల టిడిపి నాయకులు కూచిపూడి దేవేంద్ర ఆధ్వర్యంలో చింతలపూడి సాయి స్ఫూర్తి హాస్పటల్ వారిచే పలువురు వైద్యులచే బి.పి,షుగర్,లాంటివి కాకుండా మరేన్నో వైద్య పరీక్షలు చేశారు. నూజివీడు నియోజక వర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు సందర్శించి,గ్రామస్థులను బాగోగులను అడిగి తెలుసుకున్నారు.సర్పంచ్ తల్లిబోయిన సత్యనారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షులు కాటేపల్లి ప్రసాదు,మాజీ సర్పంచ్ కాటేపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలకు భంగం కలగకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించండి

- జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: సామాన్యుల హక్కులు, ప్రయోజనాలకు ఇబ్బంది లేని విధంగా భీమవరం మాస్టర్ ప్లాన్-2041 రూపొందేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి భీమవరం మాస్టర్ ప్లాన్ -2041 డ్రాఫ్ట్ పై సంబంధిత అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ సామాన్య ప్రజల ప్రయోజనాలకు ఇబ్బంది లేనివిధంగా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చిన్న, మధ్య తరహా రైతుల పంట భూములకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. మాస్టర్ ప్లాన్ లోనిర్దేశించిన శాతానికి గ్రీనరీ ఏర్పాటుకు వివిధ ప్రదేశాల్లో ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. నూతన మాస్టర్ ప్లాన్ లో ఉండి, దిరుసుమర్రు, గొల్లవాని తిప్ప, తోక తిప్ప, చెరుకువాడ ప్రాంతాలను కలిపి రూపొందించాలన్నారు. డ్రాఫ్ట్ ప్లాన్ పై స్వీకరించిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. రిక్రియేషనల్ ఏర్పాటుకు ఎక్కువ ప్రాంతాలు కాకుండా ఒకటి, రెండు ఎంపిక చేస్తే సరిపోతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి లెక్కల ప్రకారం భీమవరం మున్సిపల్ ఏరియ 25.96 స్క్వేర్ కి.మీలు, జనాభా 1.42 లక్షలు కాగా, 2020 నాటికి 48.95 స్క్వేర్ కి.మీలు, జనాభా 1.67 లక్షలుగా ఉంది. 2041 నాటికి అంచనా జనాభా 2.33 లక్షలకు అనుగుణంగా భీమవరం మాస్టర్ ప్లాన్-2041 ను రూపొందించడం జరుగుతున్న దన్నారు. రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్, పబ్లిక్, సెమీ పబ్లిక్, రిక్రియేషనల్, ట్రాన్స్పోర్ట్, కమ్యూనికేషన్, అగ్రికల్చర్,ప్రత్యేక ప్రాంతం, వాటర్ బాడీస్ కు శాతాలు వారీగా అభివృద్ధి ప్లాన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు.ఈ సమావేశంలో ఇయుడిఎ (ఏలూరు అర్బన్ డవలప్మెంట్ అథారిటీ) వైస్ చైర్మన్ డి. చంద్రశేఖర్, భీమవరం మున్సిపల్ కమిషనర్ శివ రామకృష్ణ, ఎసిపి గౌర్, రాజమహేంద్రవరం టిపిఎ వి.వి. రమణ, డిప్యూటీ సిపిఒ కె. కోటేశ్వరరావు, ఇయుడిఎ పి.ఓ ఎన్. సురేఖ, ఎపిఒ వి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మొదటి స్థానం కైకలూరుదే :డిఎన్ఆర్

విశాలాంధ్ర -కైకలూరు : గడప గడపలో తనను మొదట స్థానంలో నిలిపిన ఘనత అక్కడ జగనన్న పిలుపు ఇక్కడ మీరిచ్చిన ప్రోత్సాహాలకే దక్కుతుందని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు కైకలూరు మండల వైసీపీ శ్రేణులు,అధికారులను ఉద్దేశించి అన్నారు.ముందుగా మండలం లోని ఆలపాడు గ్రామంలో గడప గడపను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఆరాతీస్తూ ముందుకు కదిలారు.అనంతరం కైకలూరు మండలంలో విజయవంతం గా ఈరోజు తో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగుస్తున్న సందర్భంలో ఆలపాడులో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈరోజుతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగుస్తున్న సందర్భంలో ఇంత పెద్ద ఎత్తున విజయోత్సవ సభను సంకల్పించి నిర్వహిస్తున్న గ్రామ వైసీపీ శ్రేణులను అభినందిస్తున్నానని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎంపిపి అడివి వెంకట కృష్ణ మోహన్ స్వాగత పన్యాసం చేయగా మండల వైకాపా అధ్యక్షులు బత్రాజు శివాజీ, జడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ల బేబీ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మడి వెంకటేశ్వరరావు,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య,మండల వైస్ ఎంపిపి మహ్మద్ జహీర్,ముదినేపల్లి ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ,రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్పర్సన్ సైదు గాయత్రీ సంతోషి సభను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆత్మీయ అతిథిగా విచ్చేసిన పూర్వ శాసనసభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ గతంలో తాను పనిచేసిన పార్టీ తనకు ఇచ్చిన అవకాశాలు చేయించిన ఖర్చులు, గురిచేసిన అవమానాలు మాట ఇచ్చి మోసం చేసిన విధానం గుర్తుచేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ దంపతులు కొప్పుల కృష్ణకుమారి-కొప్పుల ఏడుకొండలులను గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకట రమణలు వైసీపీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

13వ తేదీ స్పందన రద్దు

విశాలాంధ్ర-భీమవరం: స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా ఈ నెల13న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించబడు జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని డివిజనల్, మండల, మున్సిపల్ కార్యాలయాల్లోను 'స్పందన' కార్యక్రమం రద్దు చేసినట్టు కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

ప్రజలపై జగన్ ప్రభుత్వం మరో బాదుడుకు సిద్ధం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం :ఇప్పటికే తుగ్లక్ నిర్ణయాల వల్ల సతమతమవుతున్న ప్రజలపై జగన్ సర్కార్ మరో బాదుడుకు సిద్ధమవుతోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగన్ సర్కార్ ప్రజలపై పన్నుల మోత మోగించడమే లక్ష్యంగా పాలన సాగిస్తోందన్నారు. పట్టణాల్లో ప్రతి ఏటా ఆస్తి పన్ను 15 శాతం పెంచాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించుకుందని దీనిలో భాగంగానే ఏప్రిల్ నుంచి కొత్త బాదుడు బాదేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని అన్నారు. ప్రజలను ఏమార్చి ఈసారి చెత్త పన్నును కూడా ఆస్తి పన్నులో కలిపేందుకు ప్రభుత్వం సిద్ధవుతోందన్నారు. ఇది జనంపై మరింత భారం మోపడమేనని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఏపీలోని పట్టణాలు, వైజాగ్ మహా నగరంలో ఆస్తులున్నవారికి భారీగా పన్నులు వడ్డిస్తున్నారని, దీనికి తోడు అదనంగా చెత్తపన్ను వేసి నడ్డివిరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆదిరెడ్డి అప్పారావు డిమాండ్ చేశారు.

ఉంగుటూరు నియోజకవర్గంలో 74 మంది ఓటర్లు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 13న జరుగుతుండగా ఉంగుటూరు నియోజకవర్గం నుండి 74 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉంగుటూరు నియోజవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. మండలాలు వారీగా ఉంగుటూరు 24 మంది, గణపవరం 20 మంది, నిడమర్రు 15 మంది, భీమడోలు 20 మంది జడ్పిటిసి, ఎంపిటిసిలతో సహా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే వైసీపీ, టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు జోరుగా ప్రచారం చేశారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: అక్రమంగా తరలిస్తున్న తెలంగాణకు చెందిన రేషన్ బియ్యాన్ని శనివారం నూజివీడు మండలంలో సీజ్ చేసినట్లు విజిలెన్స్ సిఐ శివరామకృష్ణ తెలిపారు . రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి గొల్లపల్లి వద్ద రెండు లారీల్లో తరలి వెళుతున్న 43 టన్నుల నూకలు చేసిన రేషన్ బియ్యం కనుగొని లారీలతో సహా సరుకును సీజ్ చేసినట్టు విజిలెన్స్ సిఐ తెలిపారు. దాడుల్లో పిడిఎస్ డిటి వెంకటేశ్వరరావు, వీఆర్వో వీరయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ : ఇద్దరి మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ రూరల్ నున్న రోడ్డులో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, ద్విచక్రవాహం ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమం ఉంది. బావాజీ పేటకు చెందిన శేషపు రవి(36), లూనా సెంటర్ సింగ్‌నగర్‌కు చెందిన దేవర్ల నాగరాజు(32) మృతి చెందగా, సింగ్‌నగర్‌కు చెందిన షేక్ యూసఫ్ బాషా(34) ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ముగ్గురు స్నేహితులు కలిసి నగరంలో టైల్స్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. భోజనం కోసం కండ్రిక నుండి నున్న గ్రామం పైపు ద్విచక్రవాహం పై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సత్యనారాయణ సమాధుల వద్దకు వచ్చేసరికి విజయవాడ నుండి విస్సనపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సు వాహనాన్ని ఢీకొన్న ఘటనలో రవి అక్కడికక్కడే మృతి చెందగా, నాగరాజు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

చాగల్లులో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రం చాగల్లు మండల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం శనివారం చాగల్లు లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రీడింగ్ భవనంలో రిటైర్డ్ ఎంఇఓ కె ఎస్ ఎస్ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో మాజీ అధ్యక్షుడు డి. నాగేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సంఘం బలోపేతం చేసుకోవాలని కోరారు. సంఘ సభ్యుల పుట్టిన రోజు వేడుకలను కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యుల జీతాల ఖాతాకి ఆధార్ అనుసంధానం వివరాలు తదితర అంశాలను చర్చడం జరుగింది.కార్యక్రమం లో సంఘం ఉపాధ్యక్షులు దేగల నాగేశ్వరరావు, కోశాధికారి ఆత్కూరి రామారావు, పి అనిల్ కుమార్, వి. గంగాధర్ బి. వెంకటరత్నం, జి. డేనియల్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ఆహార పదార్థాల తనిఖీ

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రాష్ట్ర ఎన్‌జేపీ పార్టీ అధ్యక్షులు కడియం సూరిబాబు, ఎన్ జేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు మేరకు అమలాపురం మద్దాలారిపేటలోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహము నెంబర్ 3 అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆహార తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం వైరల్ జ్వరాలు, రొంపలు, దగ్గులు, గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుసుమ నరసింహారాజు, బొల్లోజు రాజేష్, గున్నేపల్లి భీమశంకరం, గంటి చిరంజీవి, జి. శ్రీకాంత్ వర్మ, సాదె కృష్ణ అంబేద్కర్, సిర ప్రేమ్ కుమార్, గిడ్డల సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీకి పాలించే అర్హత లేదు

విశాలాంధ్ర - నిడదవోలు : వైసీపీ పాలనలో పరిశ్రమలు రాక యువత ఉపాధి కోల్పోతోందని, నిరుద్యోగ భృతి ఇస్తానన్న ఎన్నికలహామిని అమలు చేయని వైసీపీకి రాష్ట్రాన్ని పాలించే హక్కులేదని నిడదవోలు పట్టణ టీడీపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు.నిడదవోలు నియోజకవర్గ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణ 15వ వార్డ్ గాంధీ నగర్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ ఆకుతోట సతీష్, యూనిట్ ఇంచార్జు షేక్ కరీం, రామదాసు, దొడ్డి రామారావు, కేదార శెట్టి వెంకటేశ్వరరావు, చెట్టే సాల్మన్ రాజు, విజయ్ కుమార్, గారపాటి సూర్యకాంతం, వీరాంజనేయ చౌదరి, కోలా సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర- కంచికచర్ల: మండలం లోని కీసర గ్రామంలో అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూలు ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం పరిశీలించి - సిబ్బందితో మాట్లాడి, పిల్లలతో ముచ్చటించారు, అనంతరం గ్రామ సచివాలయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు- పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, అంగన్వాడీలకు శాశ్వత భవనాలను నిర్మించడానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు బాలింతల -శిశువుల సంక్షేమం కోసం వారికి పౌష్టికాహారం అందజేయడం కోసం పెద్ద ఎత్తున ప్రభుత్వ ఖర్చు పెడుతుంది అని గుర్తు చేశారు.

గ్రామ సచివాలయం -రైతు భరోసా కేంద్రం -వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలకు -ఆలోచనలు అనుగుణంగా పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధుల పని చేయాలన్నారు, త్వరలోనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తుందని చెప్పారు, అనంతరం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ప్రత్యేకంగా చర్చించారు, గ్రామంలో డ్రైనేజీల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా పై చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరం సర్సమ్మ, జడ్పీటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఉప సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీ స్వామి, నాయకులు పరిటాల రామ కోటేశ్వరరావు, వెలగలేటి బాబు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

పక్షుల పునరావాసానికై కోరమండల్ సంస్థ కృషి

విశాలాంధ్ర-కాకినాడ: వ్యవసాయానికి సంబంధించిన సమస్యలన్నింటికి సమగ్రమైన పరిష్కారాల తో పాటు వివిధ రకాలైన నాణ్యమైన ఉత్పత్తులు సేవలను అందించే భారతదేశపు అతిపెద్ద అగ్రి సొల్యూషన్స్ కంపెనీ, మురుగప్ప గ్రూప్‌కు చెందిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ పక్షులు పునరావాసానికి విశేష కృషి చేస్తుంది. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కి గ్రూప్‌కి చెందిన 686 ఎకరాల్లో 100 ఎకరాల భూమి నీటి వనరుల కిందికి, 383 ఎకరాల భూమి గ్రీన్ బెల్ట్ కిందికి వస్తాయి.కాకినాడలో పక్షుల కోసం పునరావాసాన్ని గ్రూప్ ప్రారంభించింది, ఇది కోరమండల్ పక్షుల స్వర్గధామంగా ప్రసిద్ధి చెందింది. 2011లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా వేల సంఖ్యలో పక్షులను కాపాడడం జరిగింది. 2013 మరియు 2014లో వరుసగా వచ్చిన ఫైలిన్, హుద్‌హుద్ తుపాన్ల లాంటి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా కూడా సమర్థవంతమైన చర్యలను బృందం చేపట్టింది. బృందం సుమారు 700 పక్షులను కాపాడింది, అవి మళ్ళీ ఎగరగలిగే వరకూ ఆశ్రయాన్నీ, వైద్య సదుపాయాలనూ వారు కల్పించారు. పక్షులు ఆహారం తీసుకోవడానికీ, సంతానోత్పత్తికీ ఒక చక్కని ఆవాసాన్ని సమకూర్చింది.

విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ బృందం

విశాలాంధ్ర-విజయవాడ : కృష్ణాజిల్లా వైఎస్సార్ తాడిగడప మున సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో యాజమన్యం పూర్తిగా వైఫల్యం చెందారని, ఫీజుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు కల్పించాల్సిన వసతులపై ఏ మాత్రం లేదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు మందగళ్ళ సాయికుమార్ ఆరోపించారు. రెండు రోజుల క్రితం స్థానిక శ్రీ చైతన్య పాఠశాల కానూరు ఐపీఎల్, ఎంపీఎల్ క్యాంపస్‌లో 10వ తరగతి విద్యార్థి ఎం.జస్వంత్ శ్రీ సాయి విద్యుదాఘాతంతో మరణించిన ఘటనా స్థలాన్ని శనివారం విద్యార్థి యువజన సంఘాల నాయకులు పరిశీలించారు. దీనిపై స్పెషల్ కమిటీ నియమించి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మందగళ్ళ సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థి జస్వంత్ మరణానికి కేవలం యాజమాన్యం నిర్లక్ష్యమేనని అర్థం అవుతుందన్నారు. భవనానికి బయటి వైపు పెట్టాల్సిన ఏసీ అవుట్‌లెట్స్ లోపలి వైపు పెట్టారనీ, అక్కడ పిల్లలు బట్టలు ఆరబెట్టుకోవడానికి తాడు కట్టి బట్టలు ఆరబెట్టు కుంటున్నారనీ కనీసం వసతులు కల్పించటంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించి, బట్టల ఆరబెట్టుకోవడానికి ప్రత్యేక స్థలం కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా విద్యాధికారులు సమగ్ర విచారణ జరిపించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ ఘటనలో బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి అయ్యప్ప, యువజన సమాఖ్య అధ్యక్షులు లంక గోవింద రాజులు , ఉపాధ్యక్షులు లంకె సాయి తదితరులు ఉన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జనసేన పార్టీ పదవ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆవిర్భావ సభకు ఏర్పాట్లు పూర్తి కావచ్చాయని ఈ సభకు మచిలీపట్నం, పెడన,అవనిగడ్డ,పామర్రు, గుడివాడ నుండి అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు,వీర మహిళలు,అభిమానులు పాల్గొంటారని అంతే కాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చే పార్టీ అభిమానులు సుమారు ఐదు లక్షల వరకు వుంటారని తెలిపారు.సభకు వచ్చే వారి కోసం 20 స్టాళ్ళ లో భోజనాలు ఏర్పాటు చేస్తున్నామని అలాగే స్నాక్స్, పుచ్చకాయ ముక్కలు,ఐదు లక్షల వాటర్ పాకెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మధ్యాహ్నం మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి వారాహి వాహనంలో రోడ్డు మార్గాన సాయంత్రానికి మచిలీపట్నం చేరుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, నరసాపురం కన్వీనర్లు కిరణ్ రాయల్, రసూల్, వంపుగడల చౌదరి, గల్లా తిమోతీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలలు సైబర్ ప్రమాదంపై

అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బాలలు సరైన అవగాహన లేక ప్రమాదం అంచున ఉంటున్నారని వారిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఆర్.ఎస్.ఆర్.సిహెచ్.మూర్తి తెలిపారు. శనివారం హనుమాన్‌పేటలోని టివి భవన్‌లో చైల్డ్ లైన్-1098, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ వారు సంయుక్త నిర్వహణలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సహకారంతో సైబర్ క్రైమ్ అవగాహనా,ఆన్‌లైన్ సెఫ్టి ఫర్ చిల్డ్రన్స్ అనే అంశంపై వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అవగాహన లేక చాలా మంది బాలలు ఫోన్, కంప్యూటర్, నెట్ వాడకం అవగాహన చైతన్యం లేకపోవడం వల్ల సైబర్ ప్రమాదం అంచున పడుతున్నారన్నారు. చైల్డ్‌లైన్-1098 టీం వారు ఈ సైబర్ నేరాలపట్ల, ఆన్‌లైన్ సేఫ్టీ పట్ల అవగాహన పెంచుకుని బాలలకు-యువతకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలు 27 రకాలు ప్రస్తుతం ఉన్నాయని అపరిచుతులతో, అపరిచిత యాప్స్‌తో, ఈ మెయిల్ తో ఓటిపిలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలలు ఎదుర్కోంటున్న సమస్యలపై పెద్దలకు - తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని, ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ సమాజ పటిష్టతకు మూలం అన్నారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేయకుడదని జరుగతున్న నేరాలకు 99% కారణాలు స్మార్ట్ ఫోన్ అని పిల్లలు ఫోన్ -నెట్ వాడకం పై తల్లిదండ్రులు అజమాయిషీ-నిఘా ఉండాలని పాస్వర్డ్ లాక్ మార్చాలని అన్నాను. ఆన్‌లైన్ సైబర్ మోసాల వల్ల చాలా మంది జీవితాలను కోల్పోతున్నారని, ముఖ్యంగా బాలలు ఆన్ లైన్ గేమ్ ఇతర యాప్స్ వల్ల వారికి తెలియకుండానే ప్రమాదంలో పడిపోతున్నారని వారిలో అవగహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ పి.నాగరాజు, వర ప్రసాద్,కె. ప్రకాష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.